డిసెంబర్ 9, 2002

(డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం.59 (డిసెంబర్ 9, 2002)

భారతీయ రిజర్వు బ్యాంకు

విదేశీ మారక నియంత్రణ శాఖ

కేంద్ర కార్యాలయం

ముంబాయి 400 001

ఎ.పి. (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం.59

విదేశీ మారకంలో అధికృత డీలర్లందరికీ

మహాశయా,

**ప్రవాస భారతీయులకు (ఎన్ఆర్ఐలకు)/భారత సంతతికి చెందిన వ్యక్తులకు (పిఐఒలకు) అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల జారీ**

అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల వినియోగానికి సంబంధించి 2002, జూన్ 27 నాటి ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్సం.53 నూ తదుపరి జారీ చేసిన 2002, నవంబర్ 5 నాటి వివరణ ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం.40 ని గమనించమని అధికృత డీలర్లను కోరడమైంది.

2. ప్రస్తుతం అమలులో ఉన్న సూచనల ప్రకారం, ఎన్ఆర్ఐలు/పిఐఒలు, తమ ప్రవాస (విదేశీ) రూపాయ ఖాతాల (ఎన్ఆర్ఐ)/విదేశీ కరెన్సీ (ప్రవాస) ఖాతాల (బ్యాంకు) (ఎఫ్‌సిఎన్ఆర్) లోని నిల్వల నుంచి లేదా ఇన్వార్డ్ రెమిటెన్స్‌ల నుంచి మాత్రమే ఐసిసిల వినియోగానికి ఛార్జీలను చెల్లించవలసి ఉంటుంది. ఈ విషయాన్ని సమీక్షించిన మీదట, కార్డు హోల్డర్ల ప్రవాస (సాధారణ) రూపాయి ఖాతాలు (ఎన్ఆర్ఓ) లోని నిధుల నుంచి కూడా క్రెడిట్ కార్డు ఛార్జీల చెల్లింపులను అనుమతించాలని నిర్ణయించడమైంది. తదనుగుణంగా అధికృత డీలర్ల భారతదేశంలోని బ్యాంకులు జారీ చేసిన క్రెడిట్ కార్డుల వినియోగానికి కార్డు పరిమితి మేరకు తమ ఎన్ఆర్ఐ/పిఐఒలకు చెందిన ఎన్ఆర్ఐ ఖాతాలో డెబిట్‌లను అనుమతించవచ్చు.

ఈ డెబిట్‌లు కూడా నివాసుల అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల వినియోగానికి సంబంధించిన షరతులకు లోబడి ఉంటాయి.

3. అధికృత డీలర్‌లు, ఈ సర్క్యులర్‌లోని అంశాలను తమ దృష్టికి తీసుకువెళ్లాలి.

4. విదేశీ మారక నిర్వహణ (డిపాజిట్) నిబంధనలకు (2000) అవసరమైన సవరణలు విడిగా ప్రకటించడం జరుగుతుంది.

5. ఈ సర్క్యులర్‌లోని ఆదేశాలను విదేశీ మారకం నిర్వహణ చట్టం, 1999 (1999లోని 42వ చట్టం) లోని సెక్షన్ 10(4), సెక్షన్ 11(1) కింద జారీ చేయడమైంది.

మీ విధేయులు

(గ్రేస్ కోషీ)

చీఫ్ జనరల్ మేనేజర్